# పత్రపుష్పము

## నిమిత్త టీచర్లు మరియు బ్రాహ్మణ కులభూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతిపత్రము (12-6-17)

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాకు అతి అల్లారు ముద్దు పిల్లలు, సదా త్యాగము ద్వారా శ్రేష్ఠ భాగ్యమును అనుభవము చేసేరు, అడుగడుగులో ఫాలో ఫాదర్ చేసి, స్వయమును అతిథిగా మరియు మహానులుగా భావించేవారు, సర్వులకు ప్రేరణాదాయకులైన నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని బ్రాహ్మణ కులభూషణ సోదరీ సోదరులు ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతిని స్వీకరించండి.

తర్వాత సమాచారమేమిటంటే - జూన్ మాసము మనందరికీ అతి స్నేహీ, మధురము అయిన మమ్మా మాసము, అందరూ మధురమైన మమ్మా విశేషతలను తెలుసుకుంటూ, మమ్మా ఎల్లప్పుడూ హాజీ పాఠాన్ని చదువుతూ, ఆజ్ఞాపించేవారు ఆజ్ఞాపిస్తూ నడిపిస్తున్నారు, ఈ ఒక్క స్మృతి ద్వారా నంబర్‌వన్‌లోకి వెళ్ళిపోయారు. అడుగడుగులో ఆజ్ఞాకారులు, నమ్మకస్థులు, విశ్వాసపాత్రులుగా అయ్యేందుకు ప్రేరణనిచ్చేవారు, త్యాగము, తపస్యల ప్రతిమూర్తి అయిన మనందరి మధురమైన జగదంబ తల్లి మరియు మన పెద్ద తల్లి అయిన బ్రహ్మా అడుగులో అడుగు వేస్తూ మనందరి బ్రాహ్మణ జీవితములో సదా ఉన్నతిని చేస్తూ ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడైతే విశ్వములో మూలమూలలో 21 జూన్‌ను “యోగ దినం” రూపంలో కూడా జరుపుకుంటున్నారు. పరమాత్ముడైన తండ్రి ద్వారా నేర్పించబడిన ఈ రాజయోగము సర్వశ్రేష్ఠ యోగము, ఈ రాజయోగము ద్వారానే తనువు-మనసు స్వచ్ఛంగా మరియు ఆరోగ్యంగా అవుతాయి. ఈ సందేశమును ఇచ్చేందుకు ఇది మంచి అవకాశము. మీరందరూ చాలా మంచి సేవలు చేస్తున్నారు, ఎప్పటికప్పుడు సేవల గురించి మంచి మంచి సమాచారాలు లభిస్తూ ఉంటాయి. సేవతోపాటు స్వస్థితిపైన కూడా అందరి ధ్యానం ఉంది. ఈ జూలై-ఆగస్టు నెలలు, వర్షాకాల సమయంలో అన్నిచోట్ల చాలామంచి యోగభట్టీలు జరుగుతాయి. సంస్కారాల పరివర్తన ద్వారా ప్రపంచం పరివర్తన అయ్యేందుకు ఇది సరళ విధి.

మధురమైన బాబా మనందరికీ ఏవేవైతే మంచి కర్మలను నేర్పించారో, వాటి ఫలము బలము చాలా చాలా మంచివి. మనము బాబాను స్మృతి చెయ్యవలసిన అవసరం లేదు, స్వతహాగానే, సహజంగానే స్మృతి వస్తుంది ఎందుకంటే బాబాయే చేసి-చేయించేవారు. చేసేది, చేయించేది వారే, కనుక ఏం చేసేది, ఎలా చేసేది......ఇటువంటి ప్రశ్నలు వద్దు. కేవలము మనము శ్రీమతములో ఆజ్ఞాకారులుగా, సంబంధములో నమ్మకస్థులుగా, కార్యవ్యవహారములలో నిజాయితీగా అయ్యి ఉండాలి. ఇకపోతే, డ్రామాలో ఏదైతే ఫిక్స్ అయి ఉందో, అది మంచిగానే ఉంటుంది.

మనసు, బుద్ధి, దృష్టిలో ఒక్క మనోభిరాముడే నివసించి ఉన్నాడు. శాంతి మన ధర్మము, మందహాసము మన కర్మ. బాబాను మరియు బాబా జ్ఞానాన్ని మనదిగా చేసుకోవటం ద్వారా ఏ విషయమూ కష్టమనిపించదు. మనలో ఒకవేళ ఓర్పు వహించే గుణము ఉన్నట్లయితే సహజంగానే మధురంగా అవుతాము. మనసు శాంతిగా ఉన్నట్లయితే బుద్ధియోగము సర్వశక్తివంతునితో ఉంటుంది. మళ్ళీ బాబా ఏది చేయిస్తారో అందులో చాలా శక్తి ఉంటుంది. మనము అతీంద్రియ సుఖపు ఊయలలో, శాంతి-ఆనందము-ప్రేమల ఊయలలో ఊగుతున్నాము. పరచింతన, పరదర్శనల నుండి ఫ్రీ అయిపోయాము. మన చింతనలో బాబాయే ఉన్నారు కనుక మహాన్ పదమాపదమ భాగ్యశాలులము. ఒక్క బాబా చింతనలో ఉండటం ద్వారా ఎప్పుడూ అలసట ఉండదు. బాబా కొద్ది సమయములో ఎంతటి మంచి చదువు, పాలనను ఇచ్చారు! కనుక ధన్యవాదాలు తెలుపకుండా ఉండలేము. నేను బాబాను ఎప్పుడు చూసినా, బాబా పిల్లలందరికీ దృష్టినిచ్చి విమానములో ఎగిరిస్తున్నారు అనే ఈ అనుభవమే కలుగుతుంటుంది. సత్యమైన హృదయము చూసి ప్రభువు సంతోషిస్తారు, ధైర్యము పిల్లలది, సహాయము తండ్రిది, ఏ సంకల్పం చేస్తే దాన్ని బాబా పూర్తి చేస్తారు. సైలెన్స్‌లో ఉండటం ద్వారా మనసు, బుద్ధి, సంస్కారాలు మూడు కూడా మంచిగా పని చేస్తాయి. మననచింతన, మంథనము, జ్ఞానము, యోగము, ధారణ మరియు సేవ - ఈ నాలుగు సబ్జెక్టులలో ఎక్స్‌పర్ట్‌గా తయారుచేసింది. దివ్యబుద్ధి అనే గిఫ్ట్ లిఫ్ట్‌లా పనిచేస్తుంది. ఈ లిఫ్ట్ ద్వారా పైకి తప్పకుండా చేరుకుంటాము, కేవలము అటెన్షన్ ఇచ్చే విషయము ఉంది. సైలెన్స్‌లో ఉండటం ద్వారా రియలైజేషన్ చాలా మంచిగా అవుతుంది, దీనివలన పరివర్తన అవ్వటం సహజమౌతుంది. మరి చెప్పండి, నా మధురాతిమధురమైన సోదరీ సోదరులారా, సైలెన్స్‌ను మంచిగా అనుభవము చేస్తూ, సదా ఎగిరే కళలో ఎగురుతున్నారు కదా!

అందరూ మా చాలా చాలా స్నేహ సంపన్నమైన స్మృతులను స్వీకరించండి.

ఈశ్వరీయ సేవలో,

జానకిదాది

## అవ్యక్త ప్రేరణలు

### " విభిన్న పరిస్థితులలో ఏకరసస్థితిని తయారుచేసుకోండి"

1. ఎవరైతే ఆల్‌రౌండ్ సర్వీస్ చేస్తుంటారో వారు విశేషంగా ఈ విషయముపై ధ్యానమునుంచాలి – ఎటువంటి పరిస్థితిలోనైనా తమ స్థితి ఏకరసంగా ఉండాలి, అప్పుడే సఫలత లభిస్తుంది. శ్రీమతంలో ఎప్పుడైతే మన్మతము, దేహ–అభిమానపు మతము, శూద్రతనపు మతములను మిక్స్ చేస్తారో అప్పుడు స్థితి ఏకరసంగా ఉండదు. మనసు భిన్న–భిన్న రసాలలో (అభిరుచులలో) ఉన్నట్లైతే స్థితి కూడా భిన్న–భిన్నరకాలుగా ఉంటుంది. ఒకటే రసంలో ఉన్నట్లయితే స్థితి ఏకరసంగా ఉంటుంది.

2. ఏకరసస్థితిని తయారుచేసుకునేందుకు ఒక్కరిని తప్ప ఇతరమైన వేటిని కూడా చూస్తున్నా చూడకండి. ఏదైతే చూస్తున్నారో ఆ వస్తువులేమీ ఉండేవి కావు. కనుక ఎప్పుడైతే ఎందుకు, ఏమిటిల ఉత్పత్తి ఉండదో అప్పుడే ఏకరసంగా, స్థిరత్వంగా ఉండగలరు. ఈ ఎందుకు, ఏమిటీలే వ్యర్థసంకల్పాల అలజడికి కారణము. ఈ క్యా సమాప్తి తరువాతే సంపూర్ణత వస్తుంది.

3. సదా ఉల్లాస–ఉత్సాహాలలో ఏకరసంగా ఉండేందుకు ఎవరు సంబంధములోకి వచ్చినా – వారు స్టూడెంట్ అయినా, సహచరులైనాగానీ అందరినీ సంతుష్టపరిచే ఉత్కంఠ ఉండాలి. ఎవరిని చూసినా వారి నుండి ఎప్పుడూ మంచి గుణాన్నే తీసుకుంటూ ఉండండి. అందరిలోని గుణాల బలము లభించటం ద్వారా సదాకాలము ఉత్సాహంగా, ఏకరసంగా ఉంటారు.

4. బుద్ధిని ఒక స్థానంలో ఉంచేందుకు ఏ యుక్తి అయితే లభించిందో, దాన్ని స్మృతిలో ఉంచుకోండి. అది కదిలిపోకుండా చూసుకోండి. కదలటము అంటే అలజడిని తెచ్చుకోవటము. అప్పుడు ఇక యుద్ధములో చాలా సమయము వ్యర్థమైపోతుంది. తపస్వీలు ఏవిధంగా ఎల్లప్పుడు ఆసనంపై కూర్చుంటారో అలా మీ ఏకరసస్థితి అనే ఆసనముపై విరాజమానమై ఉన్నట్లయితే భవిష్యత్తులో సింహాసనము లభిస్తుంది.

5. అన్నింటికంటే శ్రేష్ఠ సింహాసనము బాప్‌దాదా హృదయసింహాసనాధికారులుగా అవ్వటము. కానీ ఈ సింహాసనముపై కూర్చునేందుకు మొదట అచల్–అడోల్ (స్థిరము–నిశ్చలమైన) ఏకరసస్థితి అనే సింహాసనము కావాలి. ఎప్పుడైతే అకాలతక్త్ అధికారులుగా (భృకుటీ సింహాసనాధికారులుగా) అయ్యే అభ్యాసము ఉంటుందో అప్పుడే ఏకరస స్థితి అనే సింహాసనముపై స్థితులవ్వగలరు.

6. ఏ విధమైనటువంటి విఘ్నము లేక సమస్య అయినాగానీ లేక మాయ యుద్ధమైనాగానీ, అది యుద్ధము కాదు కానీ ఆట సమానంగా అనుభవమున్నట్లయితే ఆటగా భావించటం ద్వారా చాలా సంతోషంతో దాన్ని దాటేస్తారు మరియు స్థితి ఏకరసంగా ఉంటుంది. కానీ ఒకవేళ దాన్ని యుద్ధముగా భావించినట్లయితే గాభరా చెందుతారు కూడా మరియు అలజడిలోకి కూడా వచ్చేస్తారు.

7. ఆత్మిక స్థితియొక్క అభ్యాసము ద్వారా వాయుమండలము ఆత్మికంగా తయారుచేసుకున్నట్లయితే ఇతర అన్ని విషయాలు స్వతహాగానే సరైపోతాయి, అందరూ ఏకరసంగా, ఏకమతంగా అయిపోతారు, మాయ కూడా మళ్లీ రాదు ఎందుకంటే వాయుమండలము శక్తిశాలిగా ఉంటుంది. వాయుమండలమును శక్తిశాలిగా తయారుచేసుకునేందుకు స్మృతికి చెందిన ప్రోగ్రామ్‌లను పెట్టుకోండి మరియు పరస్పరములో ఉన్నతి కోసం పరస్పరంలో ఆత్మిక సంభాషణకు చెందిన క్లాస్‌లను చెయ్యండి, స్నేహ మిలనము చెయ్యండి. ధారణా క్లాస్‌లను పెట్టినట్లయితే సఫలత లభిస్తుంది.

8. సదా ఒక్కరి స్మృతిలోనే ఉండి ఏకరసస్థితిని తయారుచేసుకున్నట్లయితే 1-1 మరియు 1లోకి వెళ్ళిపోతారు. బైట ఉన్నా కూడా ఈ పాఠాన్ని పక్కా చేసుకోండి - "సీ ఫాదర్, ఫాలో ఫాదర్" అన్న పాఠాన్ని పక్కా చేసుకున్నట్లయితే ఎప్పుడూ ఏ పరిస్థితిలో కిందామీదా అవ్వరు ఎందుకంటే సాకార బాబా ఎప్పుడూ కిందామీదా అవ్వలేదు, ఎల్లప్పుడూ అలసిపోనివారుగా ఉంటూ ఏకరసస్థితికి ఉదాహరణమూర్తిగా అయ్యి చూపించారు. అలా పిల్లలైన మీరు కూడా ఇతరులకు ఉదాహరణగా అవ్వాలి, ఇదే సర్వీస్.

9. ఏకరసస్థితిలో స్థితులయ్యేందుకు కర్మేంద్రియజీత్‌లుగా అవ్వండి. ఏ ఒక్క కర్మేంద్రియపు ఆకర్షణ ఉన్నా కూడా అది బాబాకు చెందినవారుగా అవ్వనివ్వదు. ఏకరసస్థితిలో స్థితులవ్వనివ్వదు. నంబర్‌వన్‌లోకి వెళ్లనివ్వదు.

10. ఏకరసస్థితిని తయారుచేసుకునేందుకు కర్మయోగిగా అవ్వండి. కర్మయోగి ముందుకు ఎవరు ఎలా వచ్చినాగానీ వారు స్వయమే సదా అతీతులుగా, ప్రియమైనవారుగా ఉంటారు. వీరిది ఈ పాత్ర నడుస్తుంది అని జ్ఞానము ద్వారా తెలుసుకుంటారు. వారు మంచిని మంచిగా భావించి సాక్షీగా అయ్యి చూస్తారు. చెడును దయాహృదయంతో దయాదృష్టి ద్వారా పరివర్తన చేసే శుభభావన ద్వారా సాక్షీలుగా అయ్యి చూస్తారు, ఏకరసస్థితిని తయారుచేసుకునేందుకు సాధనము ఇదే.

11. సదా ఏకరసంగా, అచల్-అడోల్‌గా అయ్యేందుకు మరియు ఇతరులను అలా తయారుచేసేందుకు కావలసిన విశేష శక్తి ఈ డ్రామా పాయింట్. దీన్ని శక్తి రూపంలో ధారణ చేసేవారు ఎప్పుడూ ఓటమిని పొందరు. కానీ ఎవరైతే కేవలము పాయింట్ రూపంలో ధారణ చేస్తారో వారు డ్రామా పాయింట్‌ను వర్ణన కూడా చేస్తారు మరియు అలజడిలోకి కూడా వస్తూ ఉంటారు.

12. వినాశీ సాధనాలను ఆధారంగా చేసుకోకండి. ఇవన్నీ నిమిత్తమాత్రమైనవి, సేవ కోసం ఉన్నాయి. సేవ కోసం కార్యములో వినియోగించారు, తరువాత అతీతము. సాధనాల ఆకర్షణలో మనసు ఆకర్షితము కానివ్వకూడదు. ఎప్పుడూ ఒకే వేగము ఉండటాన్ని ఏకరసము అని అనరు. ఏకరసము అంటే సదా ఎగిరే కళ యొక్క అనుభూతి ఉండటము.

13. సర్వసంబంధాల అవినాశీ దారము ఒక్కరితోనే జోడింపబడి ఉండాలి. ఒక్క తండ్రి తప్ప ఇతరులెవ్వరూ లేరు అన్న దృఢ సంకల్పము ఉండాలి, ఒక్క సంబంధము కూడా తక్కువగా ఉండకూడదు. సర్వసంబంధాల దారము ఒక్కరితోనే బంధింపబడి ఉండాలి, అప్పుడే ఏకరసస్థితి స్వతహాగా ఉంటుంది.

14. ఎల్లప్పుడూ ప్రతి పరిస్థితిలో, పరిస్థితి మారాలేగానీ స్థితి మారకూడదు. స్థితి ఎల్లప్పుడూ ఖజానాలతో సంపన్నంగా మరియు సంతుష్టంగా ఉన్నట్లయితే పరిస్థితి వస్తుంది, వెళ్లిపోతుంది. మీ సంతుష్టతను తీసుకుపోవటానికి పరిస్థితికి ఏం శక్తి ఉంది! పరిస్థితికి చెందిన ఆటను కావాలంటే బాగా చూడండి కానీ సాక్షీలుగా అయ్యి, సంతుష్టత అనే సీట్‌పై కూర్చుని చూడండి.

15. అనేకులు ఉన్నాగానీ ఒక్కరే కనిపించాలి మరియు ఒక్కరి లగనములోనే మగ్నమై, ఏకరసస్థితిలో స్థితులైనట్లయితే ప్రత్యక్షతా గుర్తులు కనిపిస్తాయి. ప్రత్యక్షతను తీసుకువస్తామన్నదే మీ అందరి ప్రతిజ్ఞ.

16. సర్వాత్మలకు జ్ఞానప్రకాశమును ఇచ్చేందుకు ఎల్లప్పుడూ శుభభావన మరియు కళ్యాణపు భావనలు ఉంచుకొని ఏవిధంగా ప్రయత్నము చేస్తూ ఉంటారో అలాగే మీ ఈ దైవీ సంగఠనను కూడా ఏకరసస్థితిలో స్థితి చేసి సంగఠనశక్తిని పెంచేందుకు ఇతరుల పట్ల భిన్న-భిన్న రూపాల ద్వారా ప్రయత్నము చెయ్యండి, దీని ద్వారా ఎవరికైనా కూడా ఈ దైవీసంగఠన ఏకరసస్థితి యొక్క ప్రత్యక్షరూపము సాక్షాత్కారము అవ్వాలి, ఎప్పుడైతే ఈ దైవీ సంగఠన యొక్క ఏకరస సంపూర్ణ స్థితి ప్రఖ్యాతమౌతుందో అప్పుడు బాప్‌దాదా ప్రత్యక్షత సమీపంగా వస్తుంది.